Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............
మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే ఎలోహీంను ప్రేమించుట

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
**Postal Regd. No. H/APM/01/2009-2011**
Valid upto 12/2011
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 50/-**

To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph: 98493 85038

VOLUME : 13 ADAR,1 5771 (FEB-MAR 2011) PAGES:4 ISSUE 152,153

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మత శాఖల వారి కొరకు కాదు**

# అబద్ధ బోధకుల సున్నతి

బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

***– కొందరు యూదయ నుండి వచ్చి – మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనేగాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి. సౌలునకును బర్నబాకును వారితో విశేష వివాదమును తర్కమును కలిగినపుడు, ఈ అంశము విషయమై సౌలును బర్నబాయు తమలో మరికొందరును యెరూషలేమునకు అపోస్తలులయొద్దకును పెద్దలయొద్దకును వెళ్ళవలెనని సహోదరులు నిశ్చయించిరి***........................................................................ అ॥కార్య 15:1,2

***– అయితే కేఫా అంతియొకయకు వచ్చినప్పుడు అతడు అపరాధిగా తీర్చబడెను గనుక నేను ముఖాముఖిగా అతనిని ఎదిరించితిని; ఏలయనగా యాకోబునొద్దనుండి కొందరు రాకమునుపు అతడు అన్యజనులతో భోజనము చేయుచుండెను గాని వారు రాగానే సున్నతి పొందిన వారికి భయపడి వెనుక తీసి వేరైపోయెను. తక్కిన యూదులును అతనితో కలిసి మాయవేషము వేసికొనిరి గనుక బర్నబా కూడా వారి వేషధారణ చేత మోసపోయెను***......................... గలతీ 2:11-13

మొదటి శతాబ్దపు అనేకమైన అబద్ధపుబోధలలో సున్నతి అనునది యూదుల ద్వారా వచ్చిన అబద్ధ బోధ. దీనిని యషువ మెస్సీయ శిష్యులైన కేఫా, బర్నబా, సౌలు, యాకోబు మొదలగు వారు నిశితంగా ఖండించారు. చదవండి అ॥కార్య 15వ అధ్యాయం. యషువను మెస్సీయగా నమ్మని యూదులు అసూయపరులు, నీతిహీనులు, కాలము ఎరుగని కఠినాత్ములు. యావె సంకల్పమును నిరాకరించువారు (లూకా 7:30). వీళ్ళు ఏదో పెద్ద భక్తిపరుల్లా ఎంతసేపూ అన్యులను నీచంగా చూడడం, అన్యులను నీచంగా మాట్లాడటమే గాని అన్యులు ఎలా పరమతండ్రియైన యావె బోధకు విధేయులై (లూకా 7:29) జీవించుచున్నారో ఎరుగని అంధత్వంలో ఉన్నారు. యూదులకన్నా అన్యులే చాలా నయ్యం అన్నట్లు లేఖనాలలో కాడా మనం చదువవచ్చు. లూకా 7:9, 7:36-50. ఈ తప్పుడు యూదులను గూర్చి సౌలు గారు ఏమంటున్నారో చూడండి: – ***వారు యూదుల వలన అనుభవించినట్టి శ్రమలే మీరును మీ సొంతదేశస్థులవలన అనుభవించితిరి. ఆ యూదులు తమ పాపములను ఎల్లప్పుడు సంపూర్తి చేయుటకై సర్వాధికారియైన యషువను ప్రవక్తలను చంపి మమ్మును హింసించి, అన్యజనులు రక్షణ పొందుటకై వారితో వేము మాటలాడకూడ మమ్మును ఆటంకపరచుచు, ఎలోహీంకి ఇష్టులు కానివారును మనుష్యులందరికి విరోధులునై యున్నారు. ఎలోహీం ఉగ్రత తుదమట్టుకు వారిమీదికి వచ్చెను***...................................................1థెస్స 2:16

> **అన్యజనులు రక్షించబడి మెస్సీయ వైపు తిరగడం చూసిన యూదులు: వాళ్ళని చూసి ఓర్వలేక ఒక భారమైన కాడి వాళ్ళ నెత్తిమీద పెట్టాలనే నెపంతో, అన్యులందరూ సున్నతి పొందితేనే గాని రక్షణ లేదని బోధించడం మొదలెట్టారు**
> **(అ॥కార్య 15:1,2)**
> **క్రొత్త నిబంధన ప్రకారం గాని, యషువ మెస్సీయ శిష్యుల తీర్మానము, పరిశుద్ధాత్మప్రకారము సున్నతి అన్యజనులకు అవసరంలేదు**
> **(అ॥కార్య 15:28-29)**
> **సున్నతికీ – బాప్తీస్మానికి ఏమీ సంబంధం లేదు**

అన్యజనులు రక్షించబడి మెస్సీయ వైపు తిరగడం చూసిన యూదులు: వాళ్ళని చూసి ఓర్వలేక ఒక భారమైన కాడి (సున్నతి) వాళ్ళ నెత్తిమీద పెట్టాలనే నెపంతో, అన్యులందరూ సున్నతి పొందితేనే గాని రక్షణ లేదని బోధించడం మొదలెట్టారు (అ॥కార్య 15:1,2). అప్పుడు మెస్సీయ శిష్యులైన సౌలు-బర్నబాలు వాళ్ళతో వివాదపడి యరూషలేములోని సమాజపెద్దల దగ్గరకు వెళ్ళారు. అక్కడ కేఫా (పేతురు), సౌలు, బర్నబా, మరియు యాకోబు అనువారు ఆ అంశము విషయమై చర్చించి ఒక తీర్మానానికి వచ్చారు. క్రొత్త నిబంధన పుస్తకములు ఇంకా వ్రాయబడక మునుపే **"సున్నతిని గూర్చి అన్యజనులకు ఒక లేఖ"** వ్రాసి అన్యజనసమాజములకు పంపించారు.....అ॥కార్య 15:5-35

1) యషువ మెస్సీయ ఆరోహణం అనంతరం ఆయన ఆజ్ఞకు లోబడి (మత్తయి 28:1-20 + అ॥కార్య 1:8) ఫిలిప్పు సమరయ ప్రదేశానికి వెళ్ళి సువార్త ప్రకటించగా, అనేకులైన అన్యజనులు యషువను అంగీకరించారు. అ॥కార్య 8:4-16., అనేకులైన అన్యజనులు యషువను నమ్మారు
2) కేఫా (పేతురు) పరిచర్య ద్వారా కూడా అనేకమంది అన్యజనులు యషువను వెంబడించారు అ॥కార్య8:14-25, 9:32, 10:48, 11:1-18.
3) సౌలు పరిచర్య ద్వారా కూడా అనేకమంది అన్యజనులు యషువను వెంబడించారు.....అ॥కార్య 13:42+44

ఇలా అన్యజనులు అనేకమంది మారిపోతూ ఉంటే యూదులు సంతోషించడానికి బదులు, సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేనట్లేనని (అ॥కార్య 15:1,2) విశేష వివాదములు, తర్కములు పెట్టుకున్నారు. దాని పరిష్కారమే

1) పేతురు బోధ.................................అ॥కార్య 16:6-11
2) సౌలు-బర్నబాల బోధ.........................అ॥కార్య 15:12
3) యాకోబు బోధ..................................అ॥కార్య 15:13-19

ఆమోసు 9:11,12ని అనుసరించి యాకోబు బోధించగా ఆఖరిగా వారు తీర్మానించిన విషయం ఏమిటంటే;

1) విగ్రహ సంబంధమైన అపవిత్రత
2) జారత్వం
3) గొంతు నులిమి చంపిన దానిని
4) రక్తము విషయము అనునవి మాత్రమే

అ॥కార్య 15:19-20+23-35., అనువాటికి అన్యజనులు దూరంగా ఉంటే చాలు అని బోధించారు. అయితే మరి నేడు "ఈ సున్నతి" బోధ ఏమిటి? ఎందుకు సున్నతి పొందుతున్నారు? ఎందుకు సున్నతి పొందమంటున్నారు?

– నేను దుబాయ్ దేశంలో ఉన్నప్పుడు చూసాను. చాలామంది దుబాయ్ వచ్చి బ్రతకలేని పరిస్థితిలో ముస్లిమ్స్‌గా మారి ముస్లిమ్స్ దగ్గర డబ్బు సంపాదించేవారు. వారు సున్నతి పొందేవారు, ముస్లిమ్ మతములో కలిసేవారు. వీరు బ్రతుకుదెరువు కొరకు మతం మార్చుకొని సున్నతి పొందేవారు. భక్తికోసం కాదు.

– ఇశ్రాయేలు మీద, యూదుల మీద ఆసక్తి గలవారు సున్నతి పొందుతారు. ఇశ్రాయేలు రబ్బీలతో సంబంధాలు పెట్టుకునేవారు కూడా సున్నతి పొందుతారు. ఎందుకంటే సున్నతి పొందకపోతే యూదులు వారి సమాజమందిరములలోనికి వీరిని రానివ్వరు. యషువ మెస్సీయ కోసం అయితే సున్నతి పొందనవసరం లేదు. యూదులకోసం, యూదుల షెకెల్స్ కోసం, జబ్బులు రాకుండా ఉండడంకోసం మొదలగు స్వార్థప్రయోజనాల కొరకు సున్నతి అవసరం.

– తీతు సున్నతి పొందినవాడు కాదు (గలతీ 2:3) యూదుల బాధ పడలేక తిమోతికి సౌలుగారు సున్నతి చెయ్యించారు (అ॥కార్య 16:1-3). క్రొత్త నిబంధన ప్రకారం గాని, యషువ మెస్సీయ శిష్యుల తీర్మానము + పరిశుద్ధాత్మ ప్రకారము అన్యజనులకు సున్నతి అవసరంలేదు.......................... (అ॥కార్య 15:28-29)

– నేడు చాలామంది: బ్రదర్ నేను సున్నతి చేయించుకున్నాను. అంటూ ఏదో ఘనకార్యం చేసినట్లు శారీరకంగా ఉప్పొంగుతున్నారు. ఎదుటివారిని సున్నతి పొందమని అడుగుతున్నారు. పైగా సున్నతి పొందని వారిని ఏదో పాపులుగా జమకట్టి మాట్లాడుచున్నారు. ఇది కేవలం శారీరక ఉప్పొంగు మాత్రమే (గలతీ 6:12-13) గాని ఆత్మీయమైన కార్యం కాదు. ఆత్మానుసారంగా నడిచేవారు ఇలాంటి శారీర కార్యములకు విలువనివ్వరు.

గనుక ఇలాంటి వారిని చూసి కంగారు పడవలసిన అవసరం లేదు. నాకు తెలిసినంత వరకు నేటి కలియుగ సున్నతిసంబంధులందరూ......మేము యూదులతో సమానము అన్నట్లు, పస్కా తీసుకోవాలంటే సున్నతి తప్పనిసరిగా పొందాలనీ, విశ్వాసులకు తండ్రియైన అబ్రహాము పొందాడనీ, యషువ మెస్సీయ, సౌలు మొదలగు వారంతా పొందారు గనుక మనమూ పొందాలి అని సాకులు చెపుతూ ఉంటారు. కాని వాస్తవానికి ఈ కారణాలు కావు గాని, యూదులతో సంబంధాలు పెట్టుకోవడానికి మాత్రమే వీరు సున్నతి పొందుతారు. ఇట్టి అబద్ధికులు కొంతకాలం పోయాక క్రొత్త నిబంధనని నమ్మని స్తితికి వస్తారు. ఇప్పటికే కొంతమంది యషువ మెస్సీయ నామము ఉచ్చరించువారు క్రొత్త నిబంధనను నమ్ముటలేదు. యషువ మెస్సీయ కాదు అంటూ రహస్యబోధలను చేస్తున్నారు. కపట సహోదరులుగా యషువ మెస్సీయ సమాజాలలో తిరుగుతున్నారు. యషువను మెస్సీయగా నమ్మని యూదులకున్న దుష్టగుణాలన్నీ ఈ సున్నతి పొందిన వారు ప్రదర్శిస్తూ ఉంటారు. పైకి ఏదో కలిసి-మెలిసి ఉన్నట్లు నటిస్తారు కాని వీళ్ళ అంతరంగం మాత్రం పచ్చి మోసం. యషువ మెస్సీయ శిష్యులు వీళ్ళకులా లేరు. సౌలు సున్నతి పొందని వారికొరకు పంపించబడినవాడు (గలతీ 2:7) అందుకే సున్నతి పొందని తీతు విషయంలో (గలతీ 2:3), సౌలు ఎంత గొప్పగా కొరింథీయులకు వ్రాసాడో మీరే చదవండి. 2 కొరింథీ 8:23,24. సున్నతి పొందని తీతును పరమతండ్రి అంగీకరిస్తుండగా (2కొరింథీ 8:16, 17, 6). వీళ్ళకేంటి అంత బాధ? ఒకసారి తీతు కనపడనందుకు సౌలు పడిన బాధ ఎలా ఉందో చూడండి. (2కొరింథీ 2:12-15, 7:5-7). పరిశుద్ధాత్మ సున్నతి పొందిన యూదులమీదికి, సున్నతి పొందని అన్యులమీదికి సమానవరముగా అనుగ్రహించబడినది. పరిశుద్ధాత్మకు, పరమతండ్రికి లేని ఈ సున్నతి భేదము వీళ్ళకు ఎక్కడనుండి వచ్చినది? గనుక ఈ సున్నతి సంబంధుల విషయమై జాగ్రత్త వహించవలసిన బాధ్యత యషువను మెస్సీయగా నమ్మిన ప్రతివ్యక్తిపైన ఉన్నది.

– చాలామంది సున్నతి బాప్తీస్మమునకు సాదృశ్యం అంటారు. అది 100% తప్పు. వాక్య విరుద్ధం.

1) యషువ మెస్సీయ 8వ దినమున సున్నతి పొంది (లూకా 2:21) రమారమి 30 సంవత్సరాల వయస్సు గలవాడై బాప్తీస్మం పొందాడు (లూకా 3:23)
2) సౌలు 8వ దినమున సున్నతి పొంది (ఫిలిప్పీ 3:5) దమస్కు రోడ్డులో దర్శనం పొంది అననీయ ద్వారా బాప్తీస్మం పొందాడు (అ॥కార్య 9:18). గనుక సున్నతికీ – బాప్తీస్మానికి ఏమీ సంబంధం లేదు.

పాత నిబంధన ప్రకారం అన్యులు సున్నతి పొందకపోతే తప్పు. క్రొత్త నిబంధన ప్రకారం అన్యులు సున్నతి పొందితే తప్పు, అట్టివారు తప్పుడు బోధలో ఉన్నట్లు లెక్క. ఉదాహరణ:- మెస్సీయ రాకమునుపు బలులు అర్పించారు. మెస్సీయ వచ్చాక బలి-నైవేద్యములు నిలిపివేయబడినవి. అయినా నేను బలి-నైవేద్యములు ఇస్తాను అంటే అది తప్పు అవుతుందా లేక ఒప్పు అవుతుందా? బలి యిచ్చినా యివ్వకపోయినా ఒకటే గనుక బలి ఇస్తాను అంటే ఒప్పు అవ్వుతుందా? మీరే ఆలోచించుకోండి. యషువ మెస్సీయ నామం వారు సున్నతి పొందడానికి గల కారణములు చాలా ఉన్నాయి. కాని అది వాక్య ప్రకారం అంటే మాత్రం 100% తప్పు. వాక్య ప్రకారం సున్నతి అవసరం లేదు. వీళ్ళు యూదులతో (***యషువను మెస్సీయగా అంగీకరించని చెడు యూదులు, వీరు తోరాను మాత్రమే నమ్ముతారు. క్రొత్త నిబంధనను నమ్మరు***) సహవాసం కోరి, వారి సమాజమందిరాలలో సభ్యత్వం కోసం మాత్రమే సున్నతి పొందుతున్నారు.

– వీళ్ళు ఇశ్రాయేలు దేశంలోని యూదుల షెకెల్స్‌కి ఆశపడి సున్నతి పొందుతున్నారు
– కొంతమంది అజ్ఞానులు, వాక్యానుభవము లేక పొందుతున్నారు
– కొంతమంది అమెరికా డాలర్ల కోసం పొందుతున్నారు
– కొంతమంది శారీకర బుగ్మతలకు బలై పొందుతున్నారు

భక్తికోసం మాత్రం కాదు, వాక్యం కోసం అంతకన్నా కాదు. యషువ మెస్సీయను సమీపించడానికి సున్నతి అడ్డుబండ కాదు. కాని యూదుల సునగోగులలోకి వెళ్ళాలనుకుంటే మాత్రం తప్పక మీకు శారీరక సున్నతి, నెత్తిమీద కిప్పా అవసరం. మీకు యూదులు ముఖ్యమా? లేక యషువ మెస్సీయ ముఖ్యమా? ఆలోచించుకొని సున్నతిసంబంధుల విషయమై జాగ్రత్తగా ఉండండి. చదవండి ఈ వాక్యం : తీతు 1:10-16

## సున్నతి అనునది:

1. అసూయపరులైన యూదుల బోధ........................................ అ॥కార్య 15:1,2
2. వివాదములను భేదములను కలుగజేయునది.............................. అ॥కార్య 11:2
3. భిన్నమైన సువార్త.......................................................గలతీ 1:6
4. మెస్సీయ శిష్యులు ఒప్పుకొననిది......................................గలతీ 2:5
5. మెస్సీయ సువార్తను చెరుపునది.......................................గలతీ 4:7
6. విశ్వాసులను కలవరపరచు బోధ......................................గలతీ 4:7
7. అది శాపగ్రస్తమైనది....................................................గలతీ 4:8
8. కపట సహోదరుల బోధ..................................................గలతీ 2:4

9. మాయావేషము కలిగినది........................................గలతీ 2:13
10. సువార్త సత్యక్రమము కానిది........................................గలతీ 2:14
11. నీతిమంతులుగా తీర్చనిది........................................గలతీ 2:16
12. మెస్సీయ మరణమునకు విలువనివ్వనిది........................................గలతీ 2:21
13. విశ్వాసులను భ్రమపరచునది........................................గలతీ 3:1
14. వివేకము కోల్పోవునట్లు చేయునది........................................గలతీ 3:1
15. శరీరానుసారమైనది........................................గలతీ 3:3
16. విశ్వాసమును భ్రష్టపరచునది........................................గలతీ 3:5
17. బాలశిక్షకునిగా ఉన్నది........................................గలతీ 3:23
18. దాస్యపు ఆత్మ కలిగినది........................................గలతీ 4:30
19. దాస్యమను కాడి........................................గలతీ 5:1
20. మెస్సీయ వలన ప్రయోజనము లేనిది........................................గలతీ 5:2
21. మెస్సీయ కృపనుండి వేరుచేయునది........................................గలతీ 5:3
22. ఏమీ ప్రయోజనము లేనిది........................................గలతీ 5:6
23. సత్యమునకు అడ్డమైనది........................................గలతీ 5:7
24. సాతాను ప్రేరేపణ కలది........................................గలతీ 5:8
25. పులిపిండి కలది........................................గలతీ 5:9
26. కలవరపరచునది........................................గలతీ 5:10
27. శిక్షింపబడునది........................................గలతీ 5:10
28. మెస్సీయ శిష్యులను హింసించునది........................................గలతీ 5:11
29. శారీరక ఉప్పొంగు........................................గలతీ 5:13
30. నాశనమునకే గాని ఉపయోగము లేనిది........................................గలతీ 5:15
31. మెస్సీయ మ్రాను విషయమై హింస పొందనిది........................................గలతీ 6:12
32. శారీరక ఉప్పొంగు మాత్రమే........................................గలతీ 6:13
33. అక్షరార్థమైనది........................................రోమా 2:29
34. శారీరక ఆస్పదము మాత్రమే........................................ఫిలిప్పీ 4:5
35. భేదము కలుగజేయునది........................................కొలస్సీ 3:11
36. ప్రయోజనము లేనిది........................................1కొరింథీ 7:19

***అనేకులు విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్ళు మూయింపవలెను. అట్టివారు ఉపదేశింపకూడనివాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు. వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెను- క్రేతీయులు ఎల్లప్పుడు అబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండిపోతులై యున్నారు. ఈ సాక్ష్యము నిజమే. ఈ హేతువుచేత వారు యూదుల కల్పనాకథలను సత్యమునుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలనులక్ష్యపెట్టక, విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము. పవిత్రులకు అన్నియు పవిత్రములే గాని అపవిత్రులకును అవిశ్వాసులకును ఏదియు పవిత్రమైనది కాదు;వారి మనస్సాక్షియు అపవిత్రపరచబడి యున్నవి. ఎలోహీంను ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గాని, అసహ్యులును అవిధేయులును ప్రతి సత్కార్యము విషయము భ్రష్టులునైయుండి తమ క్రియలవలన ఆయనను ఎరుగమన్నట్టున్నారు........................................తీతు 1:10-16***

# ఇది శత్రువు చేసిన - చేస్తున్న - చేయబోయే పని - 2

శత్రువు అనేవాడు ఎన్నిరకాలుగానైనా మనలను నాశనము చేయడానికే ఉన్నవాడు గనుక వాడు ఏ రూపంలోనైనా, ఎవరినుండైనా మనలను బాధించగలడు. శత్రుస్వరము కూడా మనం వినగలిగి ఉండాలి. పరమతండ్రి స్వరాన్ని తన గొఱ్ఱెలు ఎలా వింటాయో అదేరీతిగా శత్రుస్వరాన్ని, వాని కదలికలను కూడా మనం కనిపెట్టుకుంటూ ఉండాలి. దీనిని ఎవరు కనిపెట్టగలుగుతారంటే లేవీయులవలె (ద్వితీ 33:8-10) పూర్తిగా పరమతండ్రి కొరకు జీవించువారే. పరమతండ్రి వాక్యమునకే/మాటకే ప్రాముఖ్యత ఇచ్చువారికి సెంటిమెంట్స్ ఉండవు, ఉండకూడదు(నిర్గమ 32:26-29). లేవీయులు అంటే పరమతండ్రి సేవకులు: సహోదరులను, చెలికాలులను, ఆఖరికి పొరుగువారిని పరమతండ్రి కొరకు చంపడానికి వెనుకాడలేదు. వాక్యంలో మనం లోతుగా వెళ్ళి చూస్తే సాతాను ఫ్రెండ్స్ ద్వారా కూడా మనలను మోసపరచగలదు, కుమారులు, కుమార్తెలు రూపంలో కూడా బాధించగలడు. గనుకనే సెంటిమెంట్స్ పనికిరావు. ఆల్‌మోస్ట్ మనుష్యులందరిలోనుండి, ఆఖరికి మనలోనుండి మనలను సహితం సాతాను ప్రేరేపించి మోసంలో పడవెయ్యగలడు.

- సహజంగా ఒకే విశ్వాసమునకు చెందినవారు ఒక సమాజంగా ఉంటారు. వారిలో ఏకాత్మ, ఏకహృదయం ఉండాలి, ఉంటుంది కూడా: అ॥కార్య 4:32. అదేరీతిగా సాతాను, వాని అనుచరులలో కూడా ఏకాత్మ ఉంటుంది. లూకా 23:18, 1, 5, 23, సాతాను తాలూకా అందరిలోను ఒకే పట్టు ఉంటుంది లూకా 23:23.

పరమతండ్రి బిడ్డలలోనైనా భిన్నమైన ఆత్మ బేధాలు ఉంటాయేమో గాని (1కొరింథీ 11:18) సాతానుగాడి తాలూకా వాళ్ళలో మాత్రం చాలా చక్కటి ఏకాత్మ ఉంటుంది. ప్రాణాలు పోతున్నా నిజం మాత్రం చెప్పరు సామెతలు 29:24. వేశ్యలవలె తిని నోరు తుడుచుకొని ఏమీ ఎరగమంటారు. సామెతలు 30:19,20. ఈ మధ్యకాలంలో మాకు తటస్తించిన శోధనలో చాలామంది యషువ మెస్సీయ సమాజములకు చెందినవారు విశ్వాసులు, బోధకులు నాదగ్గరకు వచ్చారు. అన్ని విషయాలు తెలుసుకుని, వాళ్ళ ద్వారా వీళ్ళ ద్వారా ఏవేవో విషయాలు సేకరించి, ఏమీ ఎరుగమన్నట్లు నన్ను అడిగేవారు. నేను చెప్పేవాడిని: మీకు సాక్షులు అవసరం. నాకు పరమతండ్రే సాక్షి. నా మనస్తత్వం, నా ఆత్మ, మీకు తెలియకపోవచ్చు. గాని మీ మనస్తత్వం, మీ ఆత్మ నాకు తెలుసు. మీరు నాదగ్గర అబద్ధాలు ఆడతారు, దొంగల్ని దాస్తారు, ఫోనుల్లో మాట్లాడుకుంటూ ఉంటారు. పైకి ఏమీ ఎరుగని నంగనాచుల్లా నా దగ్గర నటిస్తూ ఉంటారు, అది మీ నైజం. నేను ఏదైనా ముఖాముఖిగా తేల్చుకుంటాను. ముఖం ఎదుట ఏదైతే మాట్లాడానో అదే ముఖం వెనుక మాట్లాడతాను. మీకులా నటిస్తూ ఎదుట ముఖస్తుతి చేస్తూ, వెనుక సొల్లు కబుర్లు మాట్లాడటం నాకు చేతకాదు. అది నా బ్లడ్‌లో కూడా లేదు. “కపటసహోదరుల్లా ఉండేదానికన్నా శత్రువుగా ఉండటమే మిన్న” అనేది నా సిద్ధాంతం. నాకు మధ్యవర్తులు అంటే ఇష్టం ఉండదు. నా భక్తికీ మధ్యవర్తులను నేను ఉంచుకోలేదు. నేను సింగిల్‌గానైనా ఉంటాను గాని ఎవరితోనూ మింగిల్ అవ్వను. ఒకవేళ నేను అందరితో మింగిల్ గా వ్యవహరిస్తున్నా ఆయన కొరకు నేను సింగిల్ అనే సంగతి నాకు బాగా తెలుసు.

వ్యభిచార నింద వేసారు. నాకు తెలియనంతసేపూ నేను దాని గూర్చి పట్టించుకోలేదు. కాని అది చాపక్రింద నీరులా గల్ఫ్ దేశాల వరకూ ప్రాకించారు. ఎంతోమందికి ఎస్.ఎమ్.ఎస్‌లు పంపించి మలికిపురం సమాజంలో దయ్యం ఏదో చేసేస్తుందని కలవరపరిచారు. ఏమిటి అని ఎవరైనా అడిగితే, అది ఫోన్‌లో చెప్పేది కాదు తర్వాత చెపుతాను అంటూ వాళ్ళలో ఆసక్తి రేపారు. తిరుగవలసిన ప్రదేశాలు అన్నీ రాత్రుళ్ళు-పగళ్ళు తిరిగారు. చెప్పవలసినంత చెడు చెప్పారు. నమ్మించడానికి ఏవేవో ఆధారాలు చూపించారు. చాలా చక్కగా ప్లేన్ సక్సెస్ అవుతుంది. సాతానుకు చాలా సంతోషంగా ఉంది. విషయం తెలుసుకున్న మంచి విశ్వాసులు సహితం మోసపోయి మౌనంగా ఉన్నారే తప్ప, బ్రదర్! ఏమిటిది? మీ గూర్చి ఇలా ప్రచారం జరుగుతుంది అని అడిగినవారులేరు. ఇది ఎవరో బయటవాళ్ళు చెయ్యడం లేదు. సాక్ష్యాత్తూ మా సమాజం వారే చేస్తున్నారు. పరిస్థితులను చేతులు దాటించేసి, “నా చేతులు దాటిపోయాయండి, నేనేమీ చేయలేనండి. అందరూ చెప్పేసుకుంటున్నారండి, అందరికీ తెలిసిపోయిందండి, ఎలా తెలిసిందో నాకు తెలియదండి” అంటూ నంగనాచి కబుర్లు చెపుతూ ఉండేవారు. ఏదో జరుగుతుంది, జరుగనియ్యి అని నేను ఊరుకున్నాను. పరిస్తితులు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ప్రార్థన చేసుకున్నాను. నా ఆపరేషన్ నేను స్టార్ట్ చేసాను. 1992లో నేను మలికిపురం వచ్చాను. 50 పైసలు నా చేతుల్లో లేని రోజుల్లో 50,000/- రూ॥లు చెల్లించమని ఒకామె నా మీద కేస్ వేసింది. ప్లీడర్ సలహాకి వెళితే స్పాట్‌లో 2,000/- కట్టమన్నాడు. డబ్బు లేక నా కేస్ నేనే వాదించుకోవడానికి సిద్ధపడి, ఆమె వ్రాయించిన అబద్ధాలకు సాక్ష్యములు నేనే సంపాదించుకొని 9సం॥రాలు రాజమండ్రి కోర్టుకి తిరిగి, ఆఖరికి కేస్ నెగ్గి బయటకు వచ్చాను. దాదాపు 100 కి॥మీ కేస్ నిమిత్తము వాయిదాలకు హాజరు అవ్వుతూ, కోర్టు ఆవరణలో ప్రార్థన చేసుకొని తిరుగు రాకలో పత్రికలు పంచిపెడుతూ వచ్చేవాడిని. నా అపోజిషన్ లాయర్ నన్ను చాలా భయపెట్టాడు. కాని నేను పరమతండ్రిపై భారం వేసి 50 పైసలు కూడా చెల్లించకుండా కేస్ నెగ్గి బయటకు వచ్చాను. అదే ఆపరేషన్‌ని గుర్తుకు తెచ్చుకొని ఈ సమస్యను పరిష్కరించాలని సేకరించాను ఆధారాలు: నా మీద పడిన నిందను సాక్ష్యాధారములతో నిరూపించుకొను నిమిత్తము, నేనే పోలీస్ కేస్ పెట్టి వారిని పోలీస్ ఆఫీసర్ గారి ఎదుట నిలబెట్టాను. ఇది స్త్రీకి సంబంధించినది గనుక, యస్.ఐ గారు నా పట్ల కఠినంగా వ్యవహరించారు. వాళ్ళకే ఫేవర్‌గా మాట్లాడారు. నేను అన్నిటికీ తెగించి డిసైడ్ అయ్యి వెళ్ళాను గనుక కష్టమైనా, నష్టమైనా, శిక్ష అయినా ఏది అయినా అనుభవించడానికి రెడీ అయ్యాను. యస్.ఐ గారి ఎదుట ఆ స్త్రీని విచారిస్తే- బేడ్, చెడ్డాయన అని చెప్పింది. అయితే నేను చేసిన చెడు ఏమిటో చెప్పమని యస్.ఐ గారిని అడిగాను. ఒక ఆడది ఇంతకన్నా ఏమి చెపుతాది? అని అన్నారాయన. అలా కాదు సార్, నేను చేసిన చెడు ఏమిటో విపులంగా చెప్పమనండి, నేను కూడా అన్నిటికీ డిసైడ్ అయ్యివచ్చాను, గనుక చెప్పమనండి, అని అర్థించాను. అప్పుడు యస్.ఐ గారు గ్రామపెద్దలను, సాక్షులుగా వచ్చిన వారిని బయటకు పంపి మా ఇద్దరిని ఆయన సమక్షంలో కూర్చుండబెట్టి: “ చూడు అమ్మా! నీకు ఏమీ భయంలేదు. ఇక్కడ నీవు ఎవరికీ భయపడవలసిన పని లేదు, నిజం చెప్పు. ఈ పాస్టర్ నిన్ను

........................................................................................

ఏమైనా హరాస్ చేసాడా? అని అడిగారు. అలాగే ఆయన అడగవలసిన ప్రశ్నలన్నీ ఆమెను అడిగారు. అలాంటిది ఎప్పుడూ ఆయన చేయలేదు. నేనే అప్పుడప్పుడూ ఆయనకు ఫోన్ చేసి మాట్లాడేదాన్ని. అంకుల్ గారు, ఆంటీగారు నాకు చాలా సహాయం చేసారు. నన్ను ఎంతో ప్రేమగా చూసారు. నేను రెండు పురుడ్లు వాళ్ళ ఇంట్లో పోసుకున్నాను. వారు అలాంటి వ్యక్తులు కారు అని చెప్పింది. ఆమెకున్న బాధ ఏమిటో యస్.ఐ గారికి వివరించి చెప్పుకుంది.

గౌరవనీయులైన యస్.ఐ గారు నన్ను, నా భార్యను, ఆమెను వేరు వేరుగా ఇంటరాగేట్ చేసారు. నాతో అయితే ఆయన చాలా కఠినంగా మాట్లాడారు. పాస్టరూ! నేరం ఋజువైతే నిన్ను రిమైండ్‌కి పంపిస్తానన్నారు. అప్పుడు నేనూ ఆయనకు చెప్పాను - మీ లా అండ్ ఆర్డర్ ఎలాగుంటే అలా చెయ్యండి సార్ అని. నేను నేరస్థుడను అని ఋజువు అయ్యినప్పుడు మీరు ఏ శిక్ష విధించినా దానిని నేను సంతోషంతో స్వీకరిస్తానని చెప్పాను. ఈ కేస్‌కి సంబంధించిన సాక్షి అవసరమయ్యాడు. వాస్తవంగా అతను అవసరం లేదు. కాని “నేరం ఋజువైతే నిన్ను రిమైండ్‌కి పంపిస్తాను” అని యస్.ఐ గారు అనడంతో, మా సమాజసభ్యులు+స్థానిక గ్రామపెద్దలు ఆ వ్యక్తిని 10 నిమిషాలలో రప్పిస్తామని చెప్పి, ఎందరికో ఎన్నో ఫోన్లు చేసి, ఫుల్‌గా త్రాగి ఉన్న ఆ వ్యక్తిని రప్పించారు. అప్పటికే అతను తూలుతూ నడుస్తున్నాడు. అతను రాగానే “నీకు కావలసినంత మందు పొయ్యిస్తామని ఒకరు, నీకు డబ్బు ఇస్తామని ఇంకొకరు, మేము చెప్పమన్నట్లుగా నీవు చెప్పాలని ఇంకొందరు, బ్రతిమలాడి, అదిరించి, బెదిరించి మేము చెప్పమన్నట్లుగా చెప్పకపోతే నిన్ను చంపేస్తామని, పాస్టరు బయటవాడు, అతని పక్షముగా నీవు మాట్లాడక మేము చెప్పినట్లుగా నీవు చెప్పు” అని ఆ సాక్షిని మొత్తం మీద అతనిని యస్.ఐ గారి ఎదుట నిలబెట్టారు. నా భార్యకి టెన్షన్ వచ్చేసి, సొమ్మసిల్లిపోయే పరిస్థితికి వచ్చింది. ఆమె పరమతండ్రికి మొఱ్ఱపెట్టుకొని ప్రార్థన చేసుకుంటూ ఏడ్వడం మొదలెట్టింది. నేనైతే అప్పుడే, ఆ క్షణమే పరమతండ్రికి మ్రొక్కుబడి చేసుకున్నాను. “నాయనా! నిజమంతా నీకు తెలుసు. పరిస్థితులు క్షణక్షణానికి మారిపోతున్నాయి. సాతాను చాలా ఉద్రిక్తత నాపైకి తీసుకు వస్తుంది. అంతిమ తీర్పు నీవే నాకు చెయ్యాలి. ఈ కేసు విషయంలో నీవు నాకు జయం అనుగ్రహిస్తే నా జీవితాంతమూ నీ సేవ బహుబలంగా చేస్తాను. ఆఖరికి నా ప్రాణం అయినా నీ కోసం పోగొట్టుకుంటాను. కాని సాతాను గాడ్ని జయం పొందనివ్వను.” అని ప్రార్థన చేసాను.

సాక్షిని యస్.ఐ గారి యెదుట నిలబెట్టి ఎంతో ఆనందంతో ఎదురుచూస్తున్నారు “నన్ను ఎలాగైనా రిమైండ్‌కి పంపించెయ్యాలని”. ఆ సాక్షి ఏమి జరిగిందో అదే కరెక్టుగా చెప్పాడు. అప్పుడు యస్.ఐ గారికి మొత్తం కథ (కుట్ర) అంతా అర్థమైపోయింది. “ఇప్పుడు నన్ను ఏమి చెయ్యమంటారు? ” అని అడిగారు. వాళ్ళకీ-మాకూ సమస్యలు లేకుండా చెయ్యండి, సరిపోతుంది అని అన్నాను. అలా నా సమస్యను నేను ఒక పోలీస్ ఆఫీసర్ గారి ద్వారా పరిష్కరించుకున్నాను. ఒక త్రాగుబోతువాడైనా నిజం చెప్పాడు; మేలు పొంది కృతజ్ఞత కలిగిన స్త్రీ ఒత్తుడులకు ముందు లొంగి అబద్ధం చెప్పినా, తర్వాత నిజం చెప్పింది. కాని నాతో తిని, తిరిగి, నా చేతులలో బాప్తీస్మం పొంది, నా కూడా 10-15సం॥రాలు అనుభవం సంపాదించిన వ్యక్తులు నన్ను జైలుకు పంపించాలని కుట్ర చేసారంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. వాస్తవంగా ఈ సమస్య వాళ్ళకు సంబంధించినది కాదు.

**“తనకు పట్టని జగడమును బట్టి రేగువాడు దాటిపోవుచున్న కుక్క చెవులు పట్టుకొనువానితో సమానుడు”** సామెతలు 26:17 అన్నట్లు, వాళ్ళకు సంబంధం లేని విషయం ఇది. కష్టకాలంలో ఆ కుటుంబానికి సహాయం చేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. మేము రిస్క్ తీసుకొని సహాయం చేసాము గనుకనే రిస్క్ (నింద)లో పడ్డాము. సంఘము అనేది కష్టాలలో ఎవరినీ ఆదుకోదు గాని వాళ్ళకు అనవసరమైన విషయాలలో మాత్రం తలదూర్చి కుట్రలు చేయడానికి పనికివస్తుందా? ఏ బోధకుడు కూడా విశ్వాసుల చేత తీర్పు చెప్పించుకునే హీనస్థితిలో ఉండడు. అది వాక్య ప్రకారం న్యాయాధిపతులు చేయవలసిందే గాని సంఘము (విశ్వాసులు) కాదు. అందుకే ఆ విషయం న్యాయాధిపతి దగ్గర పరిష్కరించుకుని మిగతా విషయాలు ఇక పరమతండ్రికే వదిలేసాం.

పాఠకులైన మీకు పత్రికాముఖంగా చెప్పేదేమిటంటే: ఇక ఈ విషయం ఏ మగాడు గాని ఆడది గాని ఎత్తి మామీద చెడుగా మాట్లాడితే ముందు చెప్పుతీసుకొని నాలుగు వాయించి నాకు ఫోన్ చేసి చెప్పండి. లేదా ఇది (08862-244333) మా పోలీస్ స్టేషన్ నంబర్. ఇది (94407 96566) మా గౌరవనీయులైన యస్.ఐ గారి నంబరు. వారికి ఫోన్ చేసి చెప్పండి. ఈ కేసును జిల్లా కలెక్టర్, యస్.పి, డి.యస్.పి, సి.ఐ, యస్.ఐ వార్ల వరకూ చెప్పడం జరిగింది. అధికారికంగా రిజిష్టర్ చెయ్యించాను. మాకు లీగల్-అడ్వయిజర్ కూడా ఉన్నారు.

ముఖ్యంగా యషువ మెస్సీయ నామం ధరించిన విశ్వాసులు, బోధకులు చాలా చండాలంగా ఉన్నారు. బోధలు, భక్తి, ప్రార్థనలు మామూలే. ఈ చెడు ప్రచారాలు చేసేది కూడా వీళ్ళే. వీళ్ళ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండండి. బోధలు చేస్తున్నామని చెప్పే బోధకులు సహితము ఎవడు నాలుగు మెతుకులు పెట్టి నాలుగు డబ్బులు ఇస్తారో వాళ్ళ మాటే గాని నీతిగా మాట్లాడేవాడు ఒక్కడు కూడా నాకు ఇంతవరకూ కనపడలేదు. అదేవిధంగా విశ్వాసులలో కూడా ఖండించి తప్పును తప్పు అని చెప్పగలిగినవారు కూడా నాకు కనపడలేదు. అందరూ నటించడమే తప్ప తప్పును ఖండించినవారు ఎవరూ లేరు. మా మీద ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటానికి ప్రతి ఒక్కొక్కరు నోరు తెరిచి అనేకమైన విషయాలు మాట్లాడారు గాని కష్టసమయాలలో ఎదుటివారికి సహాయము చేయడానికి మాత్రము చేతులు రాలేదు, నోరు రాలేదు. పైగా మాకు రావలసిన సొమ్ము విషయములో అందరూ అబద్దాలే ఆడి మా సొమ్ము మాకు రాకుండా చేసారు. మేము ఎవరికైనా ఇవ్వవలసి వస్తే మాత్రము మమ్మల్ని వీధిలోకి లాగి వాళ్ళకు డబ్బు ఇప్పించారు. విశ్వాసులు ఎంత మోసగాళ్ళో మాకు చాలా బాగా అర్థమైంది. వీళ్ళకన్నా అన్యులే చాలా నయ్యం అనిపించింది. వీళ్ళ మాటలు నమ్మి ఇప్పటికే చాలామంది అమాయకులు చాలా మోసపోయారు. వాళ్ళ అబద్దాలు నమ్మి భ్రష్టులయ్యారు. మమ్మల్ని ప్రేమించే మంచి విశ్వాసుల మనస్సులో విషం పోసి నాశనం చేసారు. వాళ్ళ స్వార్థంకోసం ఈ నాటకాలు ఆడారు. వీళ్ళ విజయం ఎంతకాలం ఉంటుందో అదీ చూస్తాను, యోబు 20:4. పరమతండ్రి ఉన్నాడు కదా! కంగారెందుకు?

**ఎడిటర్ నోట్**

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. **10664134898**
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. ABG **1002500102**8
Bank Code 0361
Andhra Bank, Malikipuram

# మెలకువ కలిగియున్నావా?

**మీ ఆత్మీయ సహోదరి - దివ్య**

సర్వశక్తుని యందున్న సహోదరులకు షలోం!

మహోన్నతుని రాజ్యములో చోటు కోసం ఆరాటపడుతున్నావా? ఎత్తబడు వధువు సమాజములో నీవు ఉండాలని ఆతృత కలిగియున్నావా? సృష్టికర్త దృష్టిలో నీతిమంతునిగా తీర్పుపొందాలని ఆశపడుతున్నావా? అయితే ఈ మాటలు నీకోసమే ఆ పరలోకమందున్న తండ్రి మాటలాడుచున్నాడు. చెవిగలవాడు వినును గాక. ఆయనయందు ఆకలిగొనినవాడు ఈ మాటలను భుజించును గాక.

పరలోకరాజ్యము, తమ దివిటీలు పట్టుకొని పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు బయలుదేరిన పదిమంది కన్యకలను పోలియున్నది. వీరిలో అయిదుగురు బుద్ధిలేనివారు. అయిదుగురు బుద్ధిగలవారు. బుద్ధిలేనివారు తమ దివిటీలు పట్టుకొని తమతో కూడా నూనె తీసుకొని పోలేదు. (మత్తయి 25:1-12). కావున పెండ్లి కుమారుడు వచ్చినప్పుడు బుద్ధిగలవారు కొనిపోబడిరి మరియు బుద్ధిలేని ఐదుగురు కన్యకలు విడువబడిరి. ఈ ఉపమానము చెప్పిన మెస్సీయ ఇలాగు సెలవిచ్చెను.

ఆ దినమైనను, గడియైనను మీకు తెలియదు కనుక మెలకువగా ఉండుడి......................(మత్తయి 25:13)

మరియు అపోస్తలుడైన సౌలు థెస్సలోనీక సమాజమునకు ఇలాగు వ్రాసెను.

మనము పగటివారమై యున్నాము గనుక మత్తులమై యుండక, విశ్వాస ప్రేమ అను కవచము, రక్షణ, నిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందుము.............................................................................1 థెస్స 5:8

విశ్వాసము, ప్రేమ, రక్షణ, నిరీక్షణ అనగా ఏమిటో నీవు గ్రహించగలిగితే మేల్కొనియుండి మెస్సీయను ఎదుర్కొందువు. ఏలయనగా ఆయన ఇలాగు చెప్పెను

తమ అధిపతి పెండ్లి విందు నుండి వచ్చి తట్టగానే అతనికి తలుపు తీయుటకు అతడెప్పుడు వచ్చునో అని అతని కొరకు ఎదురు చూచు మనుష్యులవలె ఉండుడి.................................................లూకా 12:36

కావున విశ్వాసము, ప్రేమ, రక్షణ, నిరీక్షణను గూర్చిన ఈ వాక్యభాగములు చదివి గ్రహించుటకు నీ మనస్సు నిలుపుము.

## 1. విశ్వాసమనగా ఏమిటి?

**"విశ్వాసమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునై యున్నది.**"................................................................................ హెబ్రీ 11:1

మరియు యషువ మెస్సీయ రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. సర్వశక్తుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడను మెస్సీయ నందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన అలాగు చేసెను..................అ॥కార్య 2:26

మరియు "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులుముగా తీర్చబడి మన సర్వాధికారియైన యషువ మెస్సీయ ద్వారా సర్వశక్తునితో సమాధానము కలిగి యుందుము"..................................అ॥కార్య 5:1

దీనిని బట్టి విశ్వాసమునకున్న ప్రాముఖ్యత తెలుపబడుచున్నది. కాగా కొందరు కేవలము మెస్సీయను విశ్వసించుట ద్వారానే అనగా విశ్వాసము ద్వారానే రక్షింపబడుదుము అన్న ఉద్దేశము కలవారైతే

"వ్యర్థుడా, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలుసుకొనగోరుచున్నావా?"............... యాకోబు 2:20

అని అడిగిన ప్రశ్నకు సమాధానముగా "మనుష్యుడు విశ్వాసమూలమున మాత్రము కాక క్రియల మూలమునను నీతిమంతుడని యెంచబడునని మీరు దీని వలన గ్రహింతిరి" (యాకోబు 2:24). కావున విశ్వాసముతో కూడిన క్రియలు నీయందు ఉంటే నీ విశ్వాసము పరిపూర్ణమగును (యాకోబు 2:23).

## 2. ప్రేమను గూర్చి తెలుసుకొందుము

ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగినవాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణవిశ్వాసము గలవాడైనను, ప్రేమలేనివాడనైతే నేను వ్యర్థుడను (1కొరింథీ 13:2) అని అపోస్తలుడైన సౌలు చెప్పుచున్నాడు. ఏలయనగా "సర్వశక్తుడు ప్రేమాస్వరూపియైయున్నాడు. ప్రేమయందు నిలిచియుండువాడు సర్వశక్తునియందు నిలిచియున్నాడు, సర్వశక్తుడు వానియందు నిలిచియున్నాడు" (1యోహాను 4:16). మరియు మెస్సీయ ఇలాగు చెప్పెను-నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమ యందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమ యందు నిలిచియుందురు.............................యోహాను 15:10

### దేనినిబట్టి యషువ ఇట్లు చెప్పుచున్నాడు?

"అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యావె సంతోషించునట్లు, ఒకడు దహనబలులను, బలులను అర్పించుటకంటె ఆజ్ఞలు గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము" (1సమూయేలు 15:22) అనునటువంటి యావె చిత్తమును గ్రహించినవాడు కాబట్టి, పరలోకమందున్న తండ్రి ఆజ్ఞలు గైకొని ఇదిగో ఈయనే ప్రియకుమారుడు. ఈయనయందు నేనానందించుచున్నానని" (మత్తయి 3:17) సర్వశక్తుని చేత ప్రశంస పొంది మనకు మాదిరిగా నిలిచెను. యషువ మెస్సీయ సర్వశక్తుని గూర్చిన రెండు ప్రాముఖ్యమైన ఆజ్ఞలను చూచినట్లయితే మొదటి ఆజ్ఞగా "నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ సర్వశక్తుడైన ఎలోహీంను ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ (మార్కు 12:30).

రెండవ ఆజ్ఞగా "నీవు నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ" (మార్కు 12:31) గా ఆయన చెప్పియున్నాడు. "ప్రధానమైన" అను మాటకు ప్రాముఖ్యమైనది అని అర్థము వచ్చును కదా! మొదటి ఆజ్ఞను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను. గమనించితివా? మరియు సర్వశక్తుని ప్రేమించుట అనగా ఏమిటి? ఆయన ఆజ్ఞలను గైకొనడమే కదా. "మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలను గైకొందురు" (యోహాను 14:15). నా ఆజ్ఞలను అంగీకరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు. నన్ను ప్రేమించువాడు నా తండ్రివలన ప్రేమింపబడును; నేనును వానిని ప్రేమించి, వానికి నన్ను కనబరచుకొందునని చెప్పెను (యోహాను 15:21). రెండవ రాకడలో యషువ మెస్సీయను ఎదుర్కొనువారు ఆయన ఆజ్ఞలను పాటించువారై యుంటారని పైవాక్యమునుబట్టి గ్రహించుచున్నాము. సర్వశక్తుని ఆజ్ఞలు (నిర్గమ 20:1-17) గైకొనువాడు నీతిమంతుడుగా ఎంచబడును. ఏలయనగా "ఆయన నీతిమంతుడైనట్టు నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు (1యోహాను 3:7) నీతిని జరిగించడమనగా ఏమిటి? మన సర్వశక్తుడైన యావె మనకాజ్ఞాపించినట్లు ఆయన సన్నిధిని ఈ సమస్తమైన ఆజ్ఞలను అనుసరించి మనము నడుచుకొనునప్పుడు మనకు నీతి కలుగును (ద్వితీ 6:25) అను ఈ వాక్యమునుబట్టి ఆజ్ఞలను అనుసరించడమే నీతిని జరిగించడమైయున్నది. మరియు ఆజ్ఞలను పాటించువాడు సర్వశక్తుని ప్రేమ యందు నిలిచియుండువాడు.................................................. యోహాను 14:15, 15:21

***దీనిని గూర్చి అపోస్తలుడైన సౌలు ఇలాగు చెప్పియున్నాడు:*** ప్రేమ కలిగి, సత్యము చెప్పువాడు మెస్సీయవలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదుము..................................................................ఎఫెసీ 4:15

***అపోస్తలుడైన యోహాను ఇలాగు చెప్పెను:*** మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే సర్వశక్తుని ప్రేమించు; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.......................................................................................1యోహాను 5:3

***అపోస్తలుడైన యాకోబు ఇలాగు చెప్పెను:*** ఎవడైనను ధర్మశాస్త్రమంతయు గైకొనియు, ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన యెడల, ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధియగునుఅని హెచ్చరించెను............యాకోబు 2:10

***అపోస్తలుడైన పేతురు ఇలాగు చెప్పెను:*** పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను అధిపతియైన రక్షకుడు మీ అపోస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకము చేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" అని చెప్పెను.........................2 పేతురు 3:2

ఇట్లుండగా ఆజ్ఞలు కొట్టివేయబడెనని కొందరు బుద్ధిహీనముగా చెప్పుచున్నారు. మన రక్షకుడైన మెస్సీయ ఈ మాటను ఎన్నడును ఆమోదించినట్లు వాక్యములోనే లేదు. ఆయన ఇలాగు చెప్పియున్నాడు:-

**"ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు: నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. కాబట్టి యీ ఆజ్ఞలలో మిగుల అల్పమైనయొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగున బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగుల అల్పుడనబడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోకరాజ్యములో గొప్పవాడనబడును"**

మత్తయి 5:17-19

### మరి కొట్టివేయబడినది ఏమిటి?

"ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు"........................ (హెబ్రీ 10:9)

గమనించు! మొదటిది, రెండవది అను మాటలు వాడబడెను. గాని క్రొత్తది, పాతది అని చెప్పబడలేదు. అలా ఆపాదించబడింది. అనగా మొదటిది పాతనిబంధనగా ఆపాదించబడి బుద్ధిహీనుల దృష్టికి కొట్టివేయబడినది. పాతనిబంధనలో ఆయన ఆజ్ఞలు ఇవ్వబడెను కావున వీరి ఉద్దేశ్యము ప్రకారము ఆజ్ఞలును కొట్టివేయబడినవి కాని వాక్యమును పరిశీలిస్తే-

కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఇలాగు చెప్పుచున్నాడు

బలియు అర్పణయు నీవు కోరలేదుగాని నాకొక శరీరమును అమర్చితివి పూర్ణహోమములును, పాపపరిహారార్థబలులును నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను - గ్రంథపుచుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, సర్వశక్తుడా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని (హెబ్రీ 10:7) మరియు మొదటి నిబంధన కూడా రక్తము లేకుండా ప్రతిష్ఠింపబడలేదు. ధర్మశాస్త్ర ప్రకారము మోషే ప్రతి యాజ్ఞను ప్రజలతో చెప్పిన తరువాత, ఆయన నీళ్ళతోను, రక్తవర్ణముగల గొఱ్ఱె బొచ్చుతోను, హిస్సోపుతోను, కోడెల యొక్కయు మేకల యొక్కయు, రక్తమును తీసికొని - సర్వశక్తిమంతుడు మీ కొరకు విధించిన నిబంధన రక్తమిదే అని చెప్పుచు, గ్రంథము మీదను, ప్రజలందరి మీదను ప్రోక్షించెను"............................................................................. (హెబ్రీ 9:18-20)

దీనిని బట్టి మొదటి నిబంధనకు సమూల అర్థము జంతుబలులు, లేక పాపపరిహారార్థబలులు. ఎన్నడు ఉండవని (హెబ్రీ 10:18), ఇవి కొట్టివేయబడెనని తెలియబడుచున్నది. అంతేగాని సర్వశక్తుని ఆజ్ఞలు కావు అని స్పష్టమగుచున్నది. "వీటి క్షమాపణ ఎక్కడ కలుగునో అక్కడ పాపపరిహారార్థబలి ఇకను, ఎన్నడును ఉండదు" (హెబ్రీ 10:18) మరియు యషువ మెస్సీయ బలియర్పణతో క్షమాపణ కలిగియున్నది. "యషువ మెస్సీయ యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము" (హెబ్రీ 10:10) కావున యషువ మెస్సీయ రక్తనిబంధన రెండవదిగా పరిగణించబడి, మొదటి నిబంధనయైన పాపపరిహారార్థ బలులు కొట్టివేయబడెను.

### తమ బుద్ధిహీనతను కనుపరచుకొనువారు-

"మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుట వలనను, మీరు మృతులై యుండగా, సర్వశక్తుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో మ్రానుకు కొట్టి, దానిమీద చేవ్రాతను తుడిచివేసి మనకు అడ్డము లేకుండా దానిని ఎత్తివేసి, మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతోకూడ మిమ్మును జీవింపజేసెను.".................(కొలస్సీ 2:13-15)

అను ఈ వాక్యమునుబట్టి ఆయన ఆజ్ఞలు కొట్టివేయబడెనని బల్లను గ్రుడ్డిగా గ్రుద్దుదురు. ఈ వాక్యమును ఆధారముచేసుకొనువాడు బల్లను బలముగా గ్రుద్దును గాని గ్రుడ్డిగా గుద్దరు. పై వాక్యములో "విరోధముగాను నుండిన పత్రమును మేకులతో మ్రానుకు కొట్టి" అని వ్రాయబడియున్నది కాని... సర్వశక్తుని ఆజ్ఞలు కొట్టివేయబడెనని వ్రాయబడియున్నదా? గమనించుము.. ధర్మశాస్త్రము కొట్టివేయబడెనని యున్నదా? ఆలోచించుము. పాతనిబంధన, ప్రవక్తల వచనములు కొట్టివేయబడెనని యున్నదా? పరీక్షించుము.

"విరోధముగా" అను మాటకు "వ్యతిరేఖముగా" అని అర్థము వచ్చును కదా! సర్వశక్తుని ఆజ్ఞలు మనుష్యులకు వ్యతిరేఖమా? లేక మనుష్యులు చేయు పాపములకు వ్యతిరేఖమా? ఆలోచించుము. నిశ్చయముగా మనుష్యులు చేయు పాపమునకే వ్యతిరేఖము కదా! ఏలయనగా "ఆజ్ఞాతిక్రమమే పాపము" (1యోహాను 3:4) మరియు "పాపము గర్భము ధరించి మరణము కనును"..............................................(యాకోబు 1:15)

ఇందును గూర్చి "మరణశిక్షకు తగిన పాపము ఒకడు చేయగా, అతని చంపి మ్రాను మీద వ్రేలాడదీయవలెను" (ద్వితీ 21:22) కావున "విరోధముగానుండిన పత్రము అనగా మన పాపములకు వ్రాయబడిన మరణశాశనము అని గ్రహించుచున్నాము.

ఈ మరణశాశనమును గూర్చి యషువ మెస్సీయ ప్రాయశ్చిత్తము చేసెను. ఏలయనగా "మరణశాసనమెక్కడ ఉండునో అక్కడ మరణశాసనమును వ్రాసిన మరణము అవశ్యము. ఆ శాసనమును వ్రాసినవాడు మరణము పొందితేనే అది చెల్లును" (హెబ్రీ 9:16) అని వ్రాయబడియున్నది. కావున విరోధమైన పత్రము ఆయనతో వ్రాయబడిన మరణశాననమని స్పష్టమగుచున్నది. కావున మెస్సీయ మరణపు ముల్లును విరిచి, మరణశాసనమును చెరిపివేసెను.

మరియు అపోస్తలుడైన సౌలు చెప్పియున్నాడు-

"కాబట్టి, ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది. ఆజ్ఞకూడా పరిశుద్ధమైనదియు, నీతిగలదియు, ఉత్తమమైనదియునై యున్నది." (రోమా 7:12) పరిశుద్ధుడైన మెస్సీయ, పరిశుద్ధమైన దానిని కొట్టివేయునా? నీతిగలదానిని తీసివేయునా? ఉత్తమమైనదానిని తుడిచివేయునా? ఆలోచించుము.

మరికొందరు ఆజ్ఞలవలన మరియు ధర్మశాస్త్రము వలన పాపమును గూర్చి తెలియబడుచున్నందున వాటికి అందనంత దూరములో నిలుచుచున్నారు (రోమా 7:7), (1యోహాను 3:4). ఇంకొందరు గ్రుడ్డిగా మెస్సీయ సైతం కొట్టివేయని ఆజ్ఞలను, ధర్మశాస్త్రమును కొట్టివేయబడినవని వక్కాణించుచున్నారు. వీరిని గూర్చి మెస్సీయ ఇలాగు చెప్పెను.

అందుకాయన వారితో ఇలాగు చెప్పెను-

ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని, వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు, మానవులు కల్పించిన పద్ధతులు, యావె ఉపదేశములని బోధించుచు నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు అని వ్రాయబడినట్టు వేషదారులైన మిమ్మును గూర్చి యెషయా ప్రవచించినది సరియే (మార్కు 7:6-8)

మెస్సీయ చేతను, అపోస్తలుల చేతను ఆజ్ఞలను గూర్చిన ప్రాముఖ్యత మొదటి నుండి చెప్పబడియున్నదని పై వాక్యములను బట్టి ఋజువుచేయబడినది. పరిపూర్ణమైన విశ్వాసము కలిగియున్నను ప్రేమ యందు నిలిచియుండక పోతే నీ ప్రయాసము వ్యర్థమగును. కావున ఆయన ఆజ్ఞలను అనుసరించుట ద్వారా ఆయనను మనము ప్రేమించి సర్వశక్తునియందు నిలిచియుండగలము. ఆయన రాకడకు సిద్ధపడగలము.

## 3. రక్షణను గూర్చి తెలుసుకొందుము:

"మరి యెవనివలనను రక్షణ కలుగదు. ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను"............. (అ॥కార్య 4:12)

"యషువ మెస్సీయ" అను నామమున తప్ప మరి ఏ నామమున రక్షణ పొందలేము. ఏలయనగా గాబ్రియేలు దూత పరలోకమునుండి తెచ్చిన ఏకైక నామము ఇదియే. భాషలనుబట్టి నామములు మనుష్యులలో ఇయ్యబడెను. కాని పరలోకపు తండ్రిచే నిర్ణయింపబడి పంపబడిన నామము ఇదియే.

"యేసు, ఈసు, జీసస్, దుర్బాల్, ఇసాసీబూస్" ఇలా ఎవరికి వారు తమ భాషలలో ఇష్టము వచ్చినట్లు మార్చిన ఈ నామములు కావు. ఏలయనగా సర్వశక్తుడు ఒక్కడే. ఆయనకు పేరు ఒక్కటే (జెకర్యా 14:9) అని వాక్యములో చెప్పబడెను.

మరియు "తండ్రియొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తీస్మమిచుచు" (మత్తయి 28:19) అని మెస్సీయ తన శిష్యులకు ఆజ్ఞాపించెను. ఆయన పలికిన మాటలలో "నామము" అని స్పష్టముగా చెప్పబడెను గాని "నామములు" అని చెప్పబడలేదు. ఆయన నామము పరిశుద్ధపరచబడును గాక అని మెస్సీయ మనలను ప్రార్థించమని చెప్పెను గదా (మత్తయి 6:10). అపోస్తలులు ఈ నామమునే ప్రకటించిరి (అ॥కార్య 4:12). ఏలయనగా మనుష్యులలో ఇయ్యబడిన మరి యే నామమున రక్షణ పొందలేము. మరియు రక్షణ యూదుల నుండియే కలుగుచున్నది (యోహాను 4:22) ఇందుకు బలమైన కారణము దత్తపుత్రత్వమును, మహిమయు, నిబంధనలను ధర్మశాస్త్రప్రధానమును, అర్చనాచారాదులును, వాగ్దానములును వీరిపై యున్నవి. పితరులు వీరి వారు; శరీరమునుబట్టి మెస్సీయ వీరిలో పుట్టెను (రోమా 9:4) అని అపోస్తలుడైన సౌలు చెప్పియున్నాడు.

దీనినిబట్టి రక్షణ పొందగోరువాడు "యషువ మెస్సీయ" నామమును ధరించుకొని ఆయన ఆజ్ఞలను పాటించవలెను. "ఎందుకనగా మన అధిపతియైన యషువ మెస్సీయ ద్వారా రక్షణ పొందుటకే సర్వశక్తుడు మనలను నియమించెను గాని ఉగ్రత పాలగుటకు నియమింపలేదు" (1థెస్స 5:9). నీవు మనుష్యులచే ఇయ్యబడిన నామములోఉన్నావా? లేక సర్వశక్తుని నామములో ఉన్నావా? యోచించుకో సమయము సమీపముగా ఉన్నది.

## 4. నిరీక్షణను గూర్చి తెలుసుకొందుము:

**"నిరీక్షణ"** ను గూర్చి అపోస్తలుడైన సౌలు ఇలాగు చెప్పెను - "మీరు మందులు గాక, విశ్వాసము చేతను, ఓర్పు చేతను, వాగ్దానములను స్వతంత్రించుకొనువారిని పోలి నడుచుకొనునట్లుగా మీలో ప్రతివాడును మీ నిరీక్షణ పరిపూర్ణమగు నిమిత్తము మీరిదివరకు కనపరచిన ఆసక్తిని తుదముట్టుకు కనపరచవలెనని ఆపేక్షించుచున్నాము" (హెబ్రీ 6:12)

మరియు "ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును" (1 యోహాను 3:3). బుద్ధిగల కన్యకలు సిద్ధపరచుకొనిన నూనె ఇదియే. దీనియందు **విశ్వాసము, ప్రేమ, రక్షణ, నిరీక్షణలు** ఉన్నవి. కావున వీరు కొనిపోబడిరి. బుద్ధిలేని కన్యకలు మందలై ఈ నూనెను తీసుకొని పోలేదు. కావున విడిచిపెట్టబడిరి. కావున ఈ నాలుగును కలిగినవాడే మేల్కొనియుండువాడు. నీవు మేల్కొనియుంటివా? నేడైనను వీటిని చదివిన తరువాత మేల్కొనియుండుటకు ఆతురత కలిగియుండుము.

# విశ్వాసము లేకుండా ఎలోహీంనకు ఇష్టుడై ఉండుట అసాధ్యము - 2

విశ్వాసం అనగా కంటికి కనిపించనిది ఉన్నదని నమ్మడం. అంతేగాకుండా కనిపించే ఈ సృష్టి యావత్తూ కనిపించని వానిచేత సృష్టింపబడినదని నమ్మడం. ఆయనే ఎలోహీం అయిన యావె. హెబ్రీ భాషలో ఆయన నామమునకు అర్థం "**నేను ఉన్నవాడను**". ఆయన తనక తానుగా ఉన్నవాడు. ఆయన శాశ్వతకాలము నుండి శాశ్వత కాలము వరకు ప్రత్యక్షమగుచుండెను. ఆయన సంవత్సరములకు మితి లేదు. కొంతమంది "సృష్టికర్త అనేవారు ఎవరూ లేరు, అంతా కల్పితం" అని వాదిస్తుంటారు. మరి సృష్టికర్త కల్పితమైతే సృష్టి కూడా కల్పితమవ్వాలి. కాని సృష్టి కల్పితం కాదే! ఆకాశము, భూమి, సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, చెట్లు, మనుష్యులు మొదలైనవన్ని కంటికి స్పష్టంగా కనబడుతున్నాయి కదా ! కాబట్టి సృష్టికర్త కూడా ఉన్నాడు. ఈ సృష్టి యావత్తు ఆయన గురించి సాక్ష్యమిచ్చుచున్నది. భక్తుడైన దావీదు, ఎలోహీంను గూర్చి ఈ విధంగా కీర్తిస్తున్నాడు. **ఆకాశములు ఎలోహీం మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది. పగటికి పగలు బోధ చేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది. వాటికి భాష లేదు మాటలు లేవు వాటి స్వరము వినబడదు**............................................(కీర్తనలు 19)

ఈ విధంగా సృష్టి అంతా ఆయన ఉనికిని తెలియజేయుచున్నది. ఈ సృష్టికర్తయైన యావె అద్వితీయుడైన యావె. నేను తప్ప ఇంకెవరూ లేరని ఆయన పలుమార్లు సెలవిచ్చుచున్నాడు. ఈయన ఆత్మరూపియై ఉండి సమస్తమును తన చిత్తప్రకారము జరిగించుకొనుచున్నాడు (కీర్తనలు 115). ఆయన తీర్పులు భూమియందంతట జరుగుచున్నవి అని భక్తుడు సెలవిచ్చుచున్నాడు. అటువంటి ఎలోహీంనందు మనం విశ్వాసము ఉంచాలి. అంతేగాకుండా ఆయన సర్వశక్తిమంతుడనియు, ఆయనకు సమస్తమును సాధ్యమే అనియు మనం పూర్ణహృదయంతో విశ్వసించాలి. అలా విశ్వసించకపోతే మాత్రం మనం పైకి ఎంత భక్తి చేసినా ఏ మాత్రం ప్రయోజనము ఉండదు.

కొంతమంది భక్తులు మనలాంటి సామాన్యశరీరులైననూ వారికున్న విశ్వాసం చేత అసాధ్యాలను సుసాధ్యం చేశారు. మోషే విశ్వాసమునుబట్టి ఎఱ్ఱసముద్రం రెండు పాయలయ్యింది. ఇంకా అనేకమైన సూచకక్రియలు, మహాత్కార్యాలు మోషే ద్వారా ఎలోహీం జరిగించాడు. యెహోషువ విశ్వాసమును బట్టి ప్రార్థన చేయగా ఒకరోజెల్లా సూర్యుడు అస్తమించలేదు. ఏలియా మనవంటి స్వభావం కలవాడైననూ తనకున్న విశ్వాసమునుబట్టి ప్రార్థన చేయగా ఆకాశమునుండి అగ్ని దిగివచ్చింది. నాలుగువందలమంది బయలు ప్రవక్తలకు వ్యతిరేకముగా ఒకేఒక్కడు నిలబడడం అంటే మాటలు కాదుకదా! ఆయనకున్న విశ్వాసం అటువంటిది మరి! ఆనాడే కాదు ఈనాడు కూడా ఆయనయందు పరిపూర్ణమైన విశ్వాసం ఉంచి, అసత్యమైన బోధలు చేయుచున్న లక్షలాదిమంది క్రైస్తవ బోధకులకు వ్యతిరేకముగా సత్యమైన జీవవాక్యమును చేపట్టి సత్యమునకై పోరాడుచున్నారు కొంతమంది ఎలోహీంయైన యావె సేవకులు. వీరిలో బ్రదర్ ఐజక్‌గారు ఒకరు. దానియేలు తనకున్న విశ్వాసమునుబట్టి సింహాలగుహాలోనికి వెళ్ళాడు, క్షేమంగా తిరిగి వచ్చాడు. ఈ సంఘటనతో మాదీయుడైన దర్యావేషు అను చక్రవర్తి ఎలోహీంయొక్క గొప్పతనాన్ని గుర్తించాడు. ఆయన మాత్రమే జీవముగల ఎలోహీం అని లోకానికి చాటాడు. దానియేలు మిత్రులైన హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారు యావె యందు విశ్వాసముంచుటచేత ఆయనకు తప్ప ఇతరులెవ్వరికీ మొక్కమనియు, ఏ విగ్రహానికి నమస్కారము చేయమనియు మహాగొప్ప సమ్రాజ్యమైన బబులోనుకు చక్రవర్తియైన నెబుకద్నెజరుకు తెగేసి చెప్పారు. మామూలుకంటె ఏడింతలు తీవ్రమైన వేడిమితో రవులుచున్న అగ్నిగుండంలోనికి విసరివేయబడినా వారి ముగ్గురి విశ్వాసమునుబట్టి వారిని విసరినవారు కాలిపోయారుగాని వారికేమాత్రం హాని జరుగలేదు. ఎలోహీంయైన యావె తన దూతను పంపి తన భక్తులను కాపాడాడు. ఆ దెబ్బకు దిమ్మతిరిగిన నెబుకద్నెజరు ఒక శాశనము ద్వారా - **హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారి ఎలోహీం పూజార్హుడు. ఈ విధముగా రక్షించుటకు సమర్థుడగు ఎలోహీం గాక మరి ఏ దేవుడును లేడు. ఏ జనులలోనైనా, ఏ భాషలు మాటలాడువారైనా గాని హనన్యా, మిషాయేలు, అజర్యా అనువారి ఎలోహీంను దూషిస్తే వాడు తుత్తునియలుగా చేయబడును. వాని యిల్లు పెంటకుప్పగా చేయబడుతుంది** అని చాటించాడు. అంతేకాకుండా రాజు ఆ ముగ్గురిని బబులోను సంస్థానములో హెచ్చించాడు. ఈ విధంగా దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యాల విశ్వాసఫలితంగా అన్యజనులలో ఎలోహీంయైన యావెకు ఘనత కలిగింది. ఆయన భక్తులు లోకంలో హెచ్చింపబడి కీర్తిప్రతిష్ఠలు పొందారు. మరి మన విశ్వాసం ఏవిధంగా ఉంది? ఎలోహీంనకు ఘనత తెచ్చేదిగా ఉందా? కనీసం చిన్న మేలునైనా పొందగలుగుతున్నామా? అని ప్రతి ఒక్కరం పరీక్షించుకోవాలి.

ఎలోహీంయైన యావె స్వకీయ జనాంగమైన ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనూ, అరణ్యములోనూ ఆయన చేసిన అద్భుతాలను చూచియు కూడా చాలాసార్లు యావె మీద, ఆయన సేవకుడైన మోషే మీద సణుగుకున్నారు. తిరుగుబాటు చేసారు. ఏదైనా ఆపద, అవసరం వచ్చినప్పుడు యావె చేసినవన్ని మరచిపోయి, విశ్వాసఘాతకులై వారు ఇష్టానుసారంగా ప్రవర్తించేవారు. అయితే ఇదేమీ కళ్ళారా చూడకపోయినా కేవలం ఆనోటా ఆ నోటా యావె చేసిన మహాత్కార్యాలను గురించి విన్న వేశ్యయైన రాహాబు మాత్రం ఆయన యందు పరిపూర్ణ విశ్వాసముంచింది. యావె తన ప్రజలచేతికి యెరికోను అప్పగింపబోవుచున్నాడని ప్రజలు, పట్టణము కూడా పూర్తిగా నాశనమైపోనున్నదని విశ్వసించి వేగులను దాచిపెట్టింది. తత్ఫలితంగా తనతోపాటు తనయింటివారందరి ప్రాణాలు దక్కించుకొంది. యాకోబు కుమారుడైన యోసేపునకు ఒక కల వచ్చింది. ఆ కలనుబట్టి యోసేపు ఎలోహీంనందు విశ్వాసముంచాడు. మధ్యలో పరిస్థితులు దారుణంగా తారుమారైనా తన విశ్వాసం కోల్పోలేదు. నీతి తప్పలేదు. చివరకు తనకువచ్చిన కల నిజమయింది. అన్యదేశమైన ఐగుప్తులో ఫరో తర్వాత అంతటివాడయ్యాడు. కాబట్టి ఎలోహీంనందు స్థిరమైన విశ్వాసముంచి ఓపికతో కనిపెట్టుకొనువారికి ఖచ్చితంగా ఎలోహీం ఎంతో గొప్ప మేలులు చేస్తాడు అని యోసేపు ఉదంతం మనకు తెలియజేయుచున్నది.

ఇక మోయాబీయురాలైన రూతు సంగతి చూచినట్లయితే ఈమె వంశపువారు ఇశ్రాయేలీయులకు అసహ్యులు. వీరితో సాంగత్యం చేయకూడదని ఎలోహీంయైన యావె తన ప్రజలకు ఖండితంగా ఆజ్ఞాపించాడు. అసలు ఈ జాతి మూలమే నీచమైన మానవ సంబంధం వల్ల ఏర్పడింది. వీరు విగ్రహారాధికులు. అటువంటి జాతికి చెందిన రూతు తన అత్తను ప్రేమించి తన ప్రజలను, తన దేశాన్ని విడిచి, తానెరుగని ఎలోహీంనందు విశ్వాసముంచి ఇంతకముందెప్పుడు చూడని కొత్త దేశముకు వెళ్ళడానికి సిద్ధపడింది. **నీ ఎలోహీమే నా ఎలోహీం, నీ జనమే నా జనము** అని అత్త వద్దన్నా సరే అత్తవెంబడి బయలుదేరి వచ్చేసింది. ఆమె తన నీతిగల ప్రవర్తనతో అత్తను, ఊరి ప్రజలను మెప్పించింది. ఆమె విశ్వాసమును బట్టి ఆ కాలంలో ఇశ్రాయేలీయులలో గొప్ప భాగ్యవంతుడును, మరి నిశ్చయంగా ఎలోహీంయందు భయభక్తులు కలిగి ఆయన ధర్మశాస్త్రము ప్రకారము నడచుకొనువాడైన బోయజునకు భార్య అయ్యింది. ఈ బోయజు వంశమునుండియే దావీదు, సొలొమోను వంటి గొప్ప చక్రవర్తులు, సర్వలోకరక్షకుడైన యషువ మెస్సీయ ఉద్భవించారు. చూసారా! రూతు విశ్వాసం ఆమెకు ఎంతటి ఖ్యాతి తెచ్చిపెట్టిందో!!

ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులలో ఒకడైన సమ్సోను గొప్పవిశ్వాసపరుడు. ఇశ్రాయేలీయులు ఎలోహీం యావె దృష్టికి దోషులు కాగా వారిని నలభై సం॥రాలు ఫిలిష్తీయుల చేతికి వారిని అప్పగించాడు. ఆ సమయంలో ఇశ్రాయేలీయులను ఫిలిష్తీయుల చేతిలోనుండి రక్షించడానికి యావె సమ్సోనును పుట్టించాడు. ఈ సమ్సోను మహా బలాఢ్యుడు. ఇతని జీవితమంతా ఫిలిష్తీయులతో పోరాటంతోనే గడిచిపోయింది. యావె అనుగ్రహించిన వర ప్రభావంతో ఫిలిష్తీయులకు కంటి మీద కునుకు లేకుండా చేశాడు. అలాంటి సమ్సోను ఒక వేశ్యకు బానిసై ఫిలిష్తీయుల చేతికి చిక్కాడు. వారు అతని కళ్ళు పీకి బందీ గృహంలో అతనిచేత తిరగలి విసిరించారు. అంతటి బలహీన స్థితిలో ఉన్నా, సమ్సోను **"తాను కేవలం ఫిలిష్తీయులను నాశనం చేయడానికి ఉన్నానన్న విశ్వాసం కోల్పోలేదు"** అతని బోడితలపై వెంట్రుకలు మొలుస్తున్నాయి. వాటితో పాటు బలము కూడా తిరిగి వచ్చింది. ఇప్పుడు సమ్సోను మరలా బలాఢ్యుడయ్యాడు. సమయం కోసం వేచిచూచాడు. ఫిలిష్తీయులు తప్పతాగి వారి దేవత గుడిలో సమ్సోనును బంధించి అతనిని ఎగతాళి చేయుచూ అతనిని పరిహాసం చేయుచున్న సమయంలో తన ప్రాణాలు పోతాయని తెలిసికూడా సమ్సోను చేసిన సాహసకార్యం వల్ల అతని జీవితకాలంలో చంపిన లెక్కకంటే ఆ దినం చచ్చిన శత్రువులు ఎక్కువమంది.

సహోదరీ సహోదరులారా! మనం లేఖనాలు చదువుతాముగాని వాటియందు నమ్మకం ఉంచం. పైకి భక్తిగలవారముగా ఉన్నాముగాని దాని శక్తిని ఆశ్రయించలేకపోతున్నాము. మనము నమ్ముకున్న ఎలోహీంనకు సమస్తమును సాధ్యమన్న విషయం మనం నమ్మాలి. అలా నమ్మితే మనపట్ల ఆశ్చర్యకరమైన కార్యాలు చేస్తాడు పరమతండ్రియైన యావె. **"నేను చిన్నవాడనైయుంటిని ఇప్పుడు ముసలివాడనై యున్నాను అయినను నీతిమంతులు విడువబడుట గాని వారి సంతానము భిక్షమెత్తుటగాని నేను చూచియుండలేదు. దినమెల్ల వారు దయాళురై అప్పు ఇచ్చుచుందురు. వారి సంతానపువారు ఆశీర్వదింపబడుదురు.** (కీర్తనలు 37:25,26)అని భక్తుడైన దావీదు పాడుచున్నాడు. ఆ విధంగా ఆయనయందు భయభక్తులు కలిగియున్న మనకు ఆ దీవెన ఉంటుందని విశ్వసించాలి. అందునుబట్టి చింత లేకుండా ఉండాలి. ఒకవేళ ఈ లోకంలో స్థిరచరాస్తులు ఏమీ లేనివానిగా మనం ఉన్నట్లయితే లాజరు వలె విశ్వాసం కోల్పోకుండా జీవించాలి. ఒకవేళ అధికధనవంతులుగా మనం ఉన్నట్లయితే వాటినిబట్టి గర్వించక ఎలోహీంనందు మాత్రమే అతిశయించువారముగా ఉండాలి. దురదృష్టవశాత్తు మనకున్న ఆస్తిపాస్తులన్ని పోగొట్టుకొని, రోగాలబారిన పడినా పిల్లలను కూడా పోగొట్టుకున్నా, చివరకు భార్య కూడా మనలను ద్వేషించినా యోబువలె విశ్వాసం కలిగి జీవించాలి. మనం ఈ లోకంలో అత్యున్నత పదవులలో ఉన్నా, మంత్రులుగా, ప్రధానమంత్రులుగా ఉన్నా, వాటియందు అతిశయించి ఎలోహీంను మరచిపోకుండా **యావె నా కాపరి నాకు లేమి కలుగదు ఆయనే నా శైలము, నా కోట, నా ఆశ్రయదుర్గము......** అని అనుక్షణము యావెనుబట్టి ఆనందించిన దావీదువలె విశ్వాసం కలిగి జీవించాలి. **అంజూరపు చెట్లు పూయకపోయిననూ, ద్రాక్షచెట్లు ఫలింపకపోయినను......నా రక్షణకర్తయైన నా ఎలోహీం నందు నేను సంతోషించెదను** అనుకున్న హబక్కూకు వలె విశ్వాసం కలిగి జీవించాలి. బ్రదర్ ఐజక్ గారు ఒక్కోసారి అంటుంటారు **"నేను విశ్వాసుల మీద ఆధారపడి బ్రతకడం లేదు, విశ్వాసం మీద ఆధారపడి జీవించుచున్నాను."** అలా అనడమే కాదు తన సేవ ప్రారంభం నుండి ఎంతోమంది విశ్వాసులు ఆయనవద్దకు వస్తున్నా పోతున్నా గత 25 సం॥రాలనుండి సత్యమునకై పోరాటం చేయుచూనే ఉన్నారు. బోధకులైన వారు ఆ విధంగా విశ్వాసము మీదనే ఆధారపడి కొనసాగాలి. ఇదే అపోస్తలుల మాదిరి. వీరికి మాదిరి యషువ మెస్సీయ. ఆయన పేరిట సువార్త చేసి, ఆయన నామంలో అద్భుతాలు చేసిన 70 మంది శిష్యులు, ఆయన అన్ని మాటలు అపార్థం చేసుకొని ఆయనను విడిచి వెళ్ళారు. ఆయన వారిని ఉండమని బ్రతిమాలలేదు సరికదా ఉన్న 12 మంది శిష్యులను కూడా మీరును వెళ్ళిపోవాలనుకుంటే వెళ్ళిపోవచ్చు అని చెప్పారు. అదీ మెస్సీయ గారి తత్వం.

సహోదరులారా! ఈ లోకంలో మనం జీవించిన కాలం మనకు శత్రువులు తయారవుతారు. అయితే వారి గురించి మనం దిగులుపడనవసరం లేదు. మనం గాని యావె మీద విశ్వాసముంచితే శత్రువులను మనకు మిత్రులునుగా చేస్తాడు. లేదా వారిని లేకుండా నిర్మూలము చేస్తాడు. **నా శత్రువులు నా తల వెంట్రుకలంత విస్తారంగా ఉన్నారు** అంటున్నాడు దావీదు. అంతమంది ఉన్న దావీదును ఏమి చేయలేకపోయారు. ఎందుకు? దావీదుకున్న విశ్వాసమునుబట్టి సింహాన్ని ఎదుర్కొన్నా, ఎలుగుబంటిని ఎదుర్కొన్నా, గొల్యాతును ఎదుర్కొన్నా "ఎలోహీం నాకు తోడుగా ఉన్నాడు" అన్న పరిపూర్ణ విశ్వాసమును కలిగియుండుట వలననే. మనం గాని మహోన్నతుడైన యావెను ఆశ్రయిస్తే **"నీ ప్రక్కను వేయిమంది పడిననూ, నీ కుడి ప్రక్క పదివేలమంది పడినను ఏ అపాయము నీయొద్దకు రాదు"** అని పరమతండ్రియైన యావె తన భక్తులకు అభయమిచ్చుచున్నాడు. ఇది నమ్మి ధైర్యముగా ఉండుడి. కొంతమంది విశ్వాసులుంటారు. మీరు పైకి భక్తి చేసినంత ధైర్యముగా ఉండరు. పైకి మాత్రం **వెనుక శత్రువులు వెంటాడిననూ,...............ముందు సముద్రము లెదురొచ్చినా మోషే వలె సాగెదా.......**అని తెగ పాడేస్తారు. ఒకరిద్దరు శత్రువులు ఎదురైతే మాత్రం వారికి భయపడిపోతారు. వాళ్ళు ఏమి చేసేస్తారో అని బెంగపెట్టుకుంటారు. **యావె నా పక్షమున ఉన్నాడు. నరులు నాకేమి చేయగలరు?** అన్న లేఖనాన్ని నమ్మి ధైర్యముగా జీవించండి. మన పితరులందరు శత్రువులమధ్య జీవించారు. శత్రువులతో పోరాడి గెలిచారు. అబ్రహాము, ఇస్సాకు, యాకోబు మొదలుకొని దానియేలు, ఎస్తేరు మొదలగు వారి వరకు ఉన్న భక్తులు ఆ విధంగానే జీవించారు. సహోదరులారా! ఒక్కోసారి మనం కొన్ని పరిస్థితుల్లో బలహీనపడతాము. అటువంటి సమయంలో విశ్వాసమునకు కర్త వానిని కొనసాగించువాడైన "యషువ మెస్సీయ వైపు చూచుచూ మనం బలం పొందుకోవాలి. కుటుంబంలో భార్య అవిశ్వాసి భర్త విశ్వాసి అయితే భర్త విశ్వాసాన్ని బట్టి భార్య కూడా రక్షింపబడుతుందని భర్త అవిశ్వాసి, భార్య విశ్వాసి అయితే భార్యను బట్టి భర్త కూడా రక్షింపబడవచ్చు. కాబట్టి భార్య భర్తలలో కనీసం ఒకరైనా మంచి విశ్వాసం కలిగి జీవించాలి. ఒకరు బలహీనపడితే మరొకరు బలపర్చాలి. "**నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును**" అను లేఖనాన్ని ఆధారం చేసికొని రోమన్ కథోలిక్ చర్చినే గడగడలాడించిన మార్టిన్ లూథర్ గారికి ఒక సమస్య వచ్చిందట. దాంతో ఆయన తీవ్ర విచారంలో మునిగిపోయాడు. అలా చాలా సమయం గడిచేసరికి ఆయన భార్య ఆయన విచారం పోగొట్టడానికి ఒక పథకం వేసింది. సంతాపాన్ని సూచించే నల్లని దుస్తులు ధరించి లూథర్ గారి ఎదుట కూర్చుందంట. అది గమనించిన లూథర్ గారు ఎవరు చనిపోయారు అని అడిగారట. యషువ మెస్సీయ అని భార్య సమాధానమిచ్చిందంట. అప్పుడు లూథర్ యషువ మెస్సీయ చనిపోయి తిరిగి లేచాడు కదా! అని అన్నారట. "యషువ మెస్సీయ సజీవుడుగా ఉంటే మరి ఎందుకు విచారంగా ఉన్నారు. లేచి ప్రార్థించండి! అని భార్య సమాధానమిచ్చిందట. అప్పుడు లేచి ప్రార్థన చేసుకొని బలపడ్డారట. ఆ విధంగా ఒకరికొకరు బలపర్చుకోవాలి.

సహోదరులారా! లోకరక్షకుడైన యషువ మెస్సీయ శరీరధారిగా ఈ లోకానికి వచ్చిన యావె అనునది నమ్మకమైనదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నది. కాని కొంతమంది ఆయన కేవలం ఒక ప్రవక్త అని పొరబడుచున్నారు. కొంతమంది అన్యజనులలో అయితే ఆయన మ్రాను మీద చనిపోలేదు, ఆయన ఇండియా వచ్చాడు, కాశ్మీర్ లో ఆయన సమాధి ఉంది. ఆయన పెండ్లి చేసుకొని విడాకులు ఇచ్చాడు అని నీచాతి నీచమైన అభిప్రాయాలు కల్గిఉన్నారు. యషువ మెస్సీయను రాత్రి అరెస్టు చేసి విచారణలు మీద విచారణలు చేసి 40 కొరడా దెబ్బలు కొట్టారు, గుద్దారు, తలపై ముళ్ళకిరీటం పెట్టారు. దాదాపు 2 కిలోమీటర్లంత దూరం కొండలలో ఆయన చేత మ్రాను మోయించారు. మ్రాను వేసి కాళ్ళ చేతులలో మేకులు కొట్టారు. దాదాపు మూడు గంటలపాటు నరకయాతనపడి ఆయన మ్రాను మీద ప్రాణం విడిచాడు. లోకాన్ని సృష్టించిన సృష్టికర్తకు జరిగినదానిని చూడలేక సూర్యుడు చీకటి కమ్మాడు. భూమి గజగజ వణికింది. ఇంకా అనుమానం పోక బల్లెంతో ప్రక్కలో పొడిస్తే రక్తం, నీరు కారాయి. ఆతర్వాత దాదాపు 3 గంటలు గడిచాక ఆయనను మ్రాను మీద నుండి దింపి సమాధి చేసారు. ఇంత దారుణమైన పరిస్థితులు ఎదుర్కొన ఏ మనిషి బ్రతుకుతాడా! అక్కడనుండి లేచి పోయి ఇండియా వస్తాడా? ఎంతదారుణమైన అబద్దాలు. ఆయనను సమాధి చేసినా అనుమానాలు పోని దుర్మార్గులైన ప్రధాన యాజకుడు, శాస్త్రులు పరిసయ్యులు, సమాధికి సైనిక పహారా కూడా ఏర్పాటు చేసారు. కాని లేఖనముల ప్రకారం జీవాధిపతియైన యషువ మరణాన్ని జయించి లేచాడు. ఈ వార్త తట్టుకోలేక కొంతమందికి సొమ్మిచ్చి ఆయన శిష్యులు ఆయన శవాన్ని సమాధినుండి ఎత్తుకొని పోయారని అబద్ధ ప్రచారం చేయించారు. నేటికి ఈ మూర్ఖ జనాంగం దానినే పట్టుకొని వ్రేలాడుతున్నారు. ఆయన జీవించిన కాలంలో యషువ చేసిన అద్భుతాలు చూసి ఓర్వలేక ఎక్కడ తమ గౌరవం పోతుందో, ఎక్కడ తమకు ఘనత తగ్గిపోతుందో అని భయపడిపోయిన శాస్త్రులు, పరిసయ్యులు, ఈయన మరియ కుమారుడు కాడా, వడ్లవాని కుమారుడు కాడా, ఇతని సోదరసోదరీమణులు మనతో ఉన్నవారు కారా అని యషువ మెస్సీయను తేలికగా తీసిపారేసేవారు. **ఈవిధమైన వారికి అవిశ్వాసాన్ని బట్టి యషువ మెస్సీయ తన స్వదేశములో ఏ అద్భుతమును చేయలేదు (మార్కు 6:5).** వీరి సంగతి ఎలా వున్న వేశ్యయైన సమరయస్త్రీ, సుంకరి జక్కయ్య ఇంకా అనేకమంది సామాన్య ప్రజలు ఈయనను మెస్సీయగా గుర్తించారు, విశ్వసించారు, వెంబడించారు. ఈనాడు కోట్లకొలది ప్రజలు యషువ మెస్సీయను తమ స్వంత రక్షకునిగా అంగీకరించి ఆయనను పూజిస్తున్నారు. ఇది అసత్యము మీద సత్యము అవిశ్వాసము మీద విశ్వాసం సాధించిన విజయం. తనను నమ్మినవారికి నిత్యజీవమునిచ్చుటకును నమ్మనివారిని నిత్యనరకాగ్నిలోనికి త్రోసివేయుటకును ఆయన మరలా రానైయున్నాడు. ఇది సత్యం..........కాబట్టి ఇందు విషయమై ధైర్యము కలిగి మన విశ్వాసాన్ని జాగ్రత్తగా కాపాడుకుందాం.

సహోదరులారా! విద్యకొరకు అయితేనేమి, ఉపాధికొరకు అయితేనేమి మనలో చాలామంది స్వదేశమునకు దూరంగా విదేశాలలో నివసిస్తున్నారు. మీరు ఎక్కడ ఉన్న, ఏమి చేస్తున్న పరమతండ్రిని మరచిపోవద్దు. మీ విశ్వాసాన్ని వదులుకోవద్దు, అధైర్యపడవద్దు. మీ విశ్వాసాన్ని వృద్ధి పొందించుకొని ధైర్యంగా ఉండండి. ఈ సృష్టియావత్తు ఎలోహీం యొక్క చెప్పుచేతల్లో ఉంది. కాబట్టి ఎక్కడ వున్నా అక్కడకు మన కూడా పరమతండ్రి వస్తాడు. అక్కడ మిమ్ములను దీవిస్తాడు. ఈనాడే కాదు ఆదికాలమునుండి కూడా భక్తులైన వారు ఈ విధంగా విదేశాలలో జీవించారు. బహుగా ఆశీర్వదింపబడి, ఘనతను, కీర్తిని పొందారు. భక్తుడు యాకోబుతో ఎలోహీం అంటున్నాడు. **నేనే ఎలోహీంను. నీ తండ్రి ఎలోహీంను. ఐగుప్తునకు వెళ్ళుటకు భయపడకుము. అక్కడ నిన్ను గొప్ప జనముగా చేసెదను. నేను ఐగుప్తునకు నీతో కూడ వచ్చెదను.** కాబట్టి ఆయన బిడ్డలు ఎక్కడ ఉన్నా, ఎక్కడకు వెళ్ళినా ఆయన వారికూడా ఉంటాడు. మన పితరులు సంగతి చూడండి. యోసేపు ఐగుప్తులో ఫరో తర్వాత అంతటివాడయ్యాడు. దానియేలు బబులోనును పరిపాలించిన ముగ్గురు చక్రవర్తుల కాలములోనూ బబులోనీయులందరికంటె హెచ్చింపబడ్డాడు. హనన్యా, మిషాయేలు, అజర్యా కూడా. అదేవిధంగా నెహెమ్యా, ఎస్తేరు, మొర్దెకైలు, వారిశత్రువుల మధ్య హీరోలుగా జీవించారు. అకారణంగా మొర్దెకైని ద్వేషించి అతనిని చంపాలని చూసిన హామాను తాన చేయించిన ఉరికొయ్యమీదనే ఉరితీయబడ్డాడు. పరమతండ్రియైన యావె తన భక్తుల జోలికి ఎవరు వచ్చినా చూస్తూ ఊరుకోడు. దీనిని నమ్మి ధైర్యంగా జీవించండి. **ఇంతగొప్ప సాక్షి సమూహము మేఘం వలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతిభారమును సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు యషువ వైపు చూచుచూ, మనయెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము.** (హెబ్రీ 12:1,2) భూమ్యాకాశములను సృజించిన ఎలోహీంయైన యావె మిమ్ములను స్థిరమైన విశ్వాసులుగా తీర్చిదిద్ది బహుగా ఆశీర్వదించును గాక. ఆమెన్!

- బ్రదర్ పి. రాజు

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved